తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

మంగళవారం
6 జనవరి 2026

పేజీలు : 08


## ముధోల్‌లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేయండి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్
- భైంసా ఏరియా ఆసుపత్రి లోని పరికరాలు నిరుపయోగం
- కుభీర్ పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా మార్చండి
- అసెంబ్లీలో ప్రశ్నించిన ముధోల్ ఎమ్మెల్యే



**భైంసా, జనవరి 05 (జనంసాక్షి) :** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భైంసా ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలున్న ఇప్పటివరకు వాటిని ఇన్స్టాలేషన్ చేయకపోవడంతో సేవలు అందలేకపోతున్నాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. ముధోల్ నియోజకవర్గానికి పెద్ద ఆసుపత్రి భైంసా ఏరియా ఆసుపత్రి అని, రెండు వెంటిలేటర్లు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఇన్స్టాలేషన్ చేయడం లేదన్నారు. అదేవిధంగా 5 బేబీ కేర్ వార్నర్ మిషన్ లు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగంలోకి తేనందున పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మొబైల్ ఎక్సరే మిషన్ ఉన్నప్పటికీ ఇప్పటికీ ఉపయోగంలోకి రాలేదంటే అధికార యంత్రాంగ నిర్లక్ష్యం అద్దం పడుతుందన్నారు. బ్లడ్ బ్యాంకులో అన్ని పరికరాలు ఉన్నప్పటికీ ఉద్యోగుల భర్తీ లేకపోవడంతో ఉపయోగంలోకి రావడం లేదన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ముధోల్ లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటికి పనులు పూర్తి కాలేదని, తక్షణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. అదేవిధంగా బాసర లో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కుబీర్ మండలంలో 20వేల మంది గిరిజనులు ఉన్నారని, అక్కడ ఉన్న పి. హెచ్. సి. ని 30 పడకల ఆసుపత్రి గా మార్చాలని కోరారు. 2007లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, మిగతా 8లో..

## పారిశుధ్య సిబ్బందికి కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాల ఏర్పాటు...
- కమిషనర్ తో కలిసి హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన మేయర్....
- ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బందికి మెడికవర్ ఆసుపత్రిలో ఉచిత పరీక్షల పోస్టర్ ఆవిష్కరణ...



**వరంగల్ ఎంజీఎం, జనవరి 5(జనంసాక్షి) :** పారిశుధ్య సిబ్బంది కి కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే లక్ష్యం గా పని చేస్తున్నట్లు చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి స్పష్టం చేశారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో గల ఇండోర్ స్టేడియం వద్ద పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ లో భాగం గా ఆరోగ్యవంతమైన కార్మికులు శక్తివంతమైన నగరం లో భాగం గా బల్దియా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం జీ డబ్ల్యూ ఎం సి మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ ప్రారంభించి ప్రసంగించారు.

వార్త మెయిన్ 7లో

## గద్దెల ప్రాంతాల్లో గ్రిల్ పనుల పరిశీలన

- క్రమ పద్ధతిలో భక్తులను అనుమతించడంలో కీలక పాత్ర
- సురక్షతమైన,ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించడమే లక్ష్యం
- జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్

వార్త మెయిన్ 7లో



# ఎరుపెక్కిన ఓరుగల్లు..

- పిడిఎస్‌యు విద్యార్థుల భారీ ర్యాలీ
- డప్పు చప్పుళ్ళు నృత్యాలు పాటలతో కదం తొక్కిన కళాకారులు






**వరంగల్ బ్యూరో, జనవరి 05 (జనంసాక్షి) :** ఓరుగల్లు ఎరుపెక్కింది.. డప్పు చప్పుళ్ళు నృత్యాలు పాటలతో కళాకారులు విద్యార్థులు కదం తొక్కారు. అమరులైన విద్యార్థులను తలుచుకుంటూ ముందుకు అడుగులేశారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలని నినాదాలతో ముందుకు సాగారు. వరంగల్లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల సందర్భంగా సోమవారం హనుమకొండ ఏకశిలా పార్కు నుండి ఆర్ట్స్ కళాశాల వరకు విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలు పట్టుకొని నినాదాలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య వక్తగా పి.డి.ఎస్.యూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి.ప్రసాద్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, పిడిఎస్‌యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, పిడిఎస్‌యూ జెఎన్‌యు నాయకులు సౌరవ్, పంజాబ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ధీరద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే.భాస్కర్, ఎం.వినోద్, ప్రసంగించారు. నేడు ప్రజాస్వామ్యం సంక్షభంలో ఉందన్నారు. బ్రాహ్మణయ్య హిందుత్వ ఫాసిజం రోజురోజుకు పెరుగుతుందన్నారు. విద్యను ప్రైవేట్ వ్యాపారంగా మారుస్తూ విదేశీ ప్రైవేట్ యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు,జన్నారాపు రాజేశ్వర్, డి.శ్రీకాంత్,మంద నవీన్, సంతోష్.రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆర్.గౌతమ్ కుమార్,జి.మస్తాన్, జగజెంపుల తిరుపతి,డి.ప్రణయ్ కుమార్, కే.శ్రీనివాస్, మామిడాల ప్రవీణ్, కోశాధికారి రానా ప్రతాప్, ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజు అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్,మర్రి మహేష్ పాల్గొన్నారు.



## కోతుల వల్ల మనిషి ఆయుక్షీణం

**ఆత్మకూరు, జనవరి 05, (జనం సాక్షి) :** మండల వ్యాప్తంగా నూతన సర్పంచులకు కోతులు మొట్టమొదటి సమస్యగా చెప్పుకొనుచున్నారు. ప్రతి గ్రామంలోనూ కోతుల వలన బాధలు. ఇది సర్పంచ్ లకు పెను సవాలుగా మారిందని చెప్పుకొంటున్నారు. కోతుల గోల అని ఊరికే కొట్టి పారేయకండి కోతుల వలన మనిషి యొక్క జీవితకాలం కుంచించుకుపోతుంది. మనిషి యొక్క ఆయు ప్రమాణం తగ్గిపోతుంది .ఆయుః కాలం తగ్గిపోతుంది. అర్ధాయిష్యూ అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. అనతికాలంలోనే అంగవైకల్యం సంభవిస్తున్నది. కోతులు ఊర్లలోకి వచ్చిన తర్వాత మనిషి యొక్క ఆయు ప్రమాణం తగ్గిపోతుంది. చాలా చోట్లలో ప్రాణ నష్టం కూడా జరుగుతుంది. గ్రామాలలో కోతుల మిగతా 8లో..

# విద్యార్థులు పరీక్షలపై భయాందోళనకు గురికావద్దు



**ఖానాపూర్ రూరల్ 5 జనవరి (జనం సాక్షి):** విద్యార్థులు పది పరీక్షల పై ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రతి సబ్జెక్టు వారీగా పాఠ్యాంశాలపై ప్రణాళికతో చదువుతు ముందుకు వెళ్లాలని పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క సబ్జెక్టు వారీగా పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాన్ని తలిదండ్రుల తో చర్చించారు.ఈ సందర్భ ంగా విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యం పై కూడా తల్లిదండ్రులు దృష్టి సారించాలని తెలిపారు .అన్నీ వేళలా పాఠశాలలో విద్యార్థులకు సబ్జెక్టు వారీగా ఏ సమస్యలు ఉన్నా వాటిని నివృత్తి చేయడానికి ఉపాధ్యాయులు ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కబ్జా నుండి కాపాడండి

## ఎమ్మార్వోకి వినతి



**సారంగాపూర్,జనవరి5(జనం సాక్షి)** గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసి నిరుపేదలకు ఇచ్చినటువంటి స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు ఎమ్మార్వో సంధ్యారాణి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శంకర్ సర్పంచ్ గా ఉన్నప్పుడు ప్రభుత్వం నిరుపేద షెడ్యూల్డ్ కులాల వారికి పక్కా ఇళ్ల నిర్మాణం కోసమై 50 ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసి ప్లాట్లుగా విభజించి అందజేసింది. ఇందులో 42 మంది నిర్మించుకోగా మరి కొంతమంది ఆర్థిక స్తోమత, అనివార్య కారణాల వలన నిర్మించుకోలేకపోయారు. దీంతో ఇట్టి కాలి స్థలంలో నక్క రాజన్న, లింగం కొందరు స్థలాన్ని చదును చేసి ప్రభుత్వ బోర్డును తొలగించి రేకుల షెడ్లు నిర్మాణం కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ స్థలం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవి శంకర్, మాజీ ఉప సర్పంచ్ దేవి ముత్యం,నాయకులు పోతిరెడ్డి నర్సారెడ్డి, చిన్నోళ్ల ఈశ్వర్, కె.లక్ష్మయ్య, శ్రావణ్, త్రినేష్, ప్రభాకర్, కొండ గంగన్న, నడిపి రాజేశ్వర్ యువకులు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మేర సంఘం సభ్యులు సర్పంచ్‌కు సన్మానం



**సారంగాపూర్,జనవరి5((జనం సాక్షి)** మండల కేంద్రంలో మేర సంఘం ఆధ్వర్యంలో సారంగాపూర్ నూతన సర్పంచ్గా కోనేరు భూమన్న గెలుపొందిన సందర్భంలో సోమవారం మేర సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో. మేర సంఘం అధ్యక్షుడు కర్నే నాగేశ్వర్ ఉపాధ్యక్షులు మోహన్ క్యాషియర్ సప్పై సంజీవ్ గమరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ భూమి పూజ



**సారంగాపూర్,జనవరి5(జనం సాక్షి)** సారంగాపూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త అల్లోల మురలీధర్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ సర్పంచ్ కు భూమన్న, ఉప సర్పంచ్ కృష్ణ రెడ్డి,హిందూ వాహిని సభ్యులు సత్యనారాయణ,మహేష్,రాధ కృష్ణ,సాయికుమార్, యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులకు రూ.2 లక్షల 75 వేల 600 అందజేత



**మొత్తం రూ. 4 లక్షల 24 వేల 500 అందిన ఆర్థిక సహాయం**
**గ్రామస్తులు, దాతలు, దయార్థ హృదయులకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**"జనం సాక్షి"కి ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**చెన్నారావుపేట, జనవరి 5 (జనం సాక్షి):** పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ 3వ వార్డు వాసులు, దాతలు, దయార్థ హృదయులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా అందించిన మొత్తం 2 లక్షల 75 వేల 620 రూపాయలను ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన పల్లాటి సబిత విద్యుత్ షాక్ తో ఇటీవల మృతి చెందింది. ఆమె మృతితో ఇద్దరు చిన్నారులు దేవిక, సహస్రలు పెద్ద దిక్కును కోల్పోయారు. డిసెంబర్ 27న "జనం సాక్షి" దిన పత్రికలో విద్యుత్ ఘాతంతో తల్లి మృతి.. పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులు...అని కథనం రాయడం జరిగింది.ఈ కథనాన్ని గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో తల్లిని కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని పోస్టులు పెట్టి వేడుకున్నారు. దీంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి రూ.65 వేల 800, గ్రామ 3వ వార్డు వాసులు రూ.72 వేల 116, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, దాతలు, దయార్థ హృదయులు, మిత్రులు, బంధువులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపిన 1 లక్ష 37వేల 704 రూపాయలు మొత్తం 2 లక్షల 75 వేల 620 రూపాయలను చిన్నారుల కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందించారు. ఇప్పటివరకు పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులు సహస్ర, దేవికలకు మొత్తం 4 లక్షల 24 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించినట్లు తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "జనం సాక్షి" దినపత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సమాజానికి మానసిక ఆరోగ్యసేవలు అత్యవసరం




## తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. రాంచందర్

**వరంగల్ బ్యూరో, జనవరి 5 (జనం సాక్షి)**ప్రస్తుతం నేటి ఆధునిక సమాజంలో మానసిక ఆరోగ్య సేవలు అత్యవసరమని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.మోతుకూరి రాం చందర్ అన్నారు. వరంగల్ సైన్స్ సెంటర్లో నిర్వహించిన తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు పోగు అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోత్కూరి రామచంద్రరావు పాల్గొన్నారు. అధ్యక్షులు సమావేశంలో మాట్లాడుతూ పెరుగుతున్న ఒత్తిళ్ల నడుమ అనేక జీవితాలు అర్థాంతరంగా ముగుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మానసిక ఒత్తిడితో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్న సమయంలో సైకాలజిస్ట పాత్ర కీలకమన్నారు. ముఖ్యంగా నేటి యువతరం విద్యార్థులు మరియు ప్రజలు అనేక రకాల మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటూ సర్దుబాటు చేసుకోలేక జీవితాన్ని ముగించాలనే ధోరణలు ఎక్కువ అవుతున్న ఈ తరుణంలో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ పాఠశాలలు కళాశాలలు మరియు వివిధ సమూహాలలో సమావేశాలు నిర్వహించి మానసిక ఆరోగ్యము గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు అని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మురలీధర్ రావు జిల్లా అధ్యక్షుడు పోగు అశోక్, జనరల్ సెక్రెటరీ శ్రీలత, ఉపాధ్యక్షుడు బొజ్జ సురేష్, హరీష్, భారత అశోక్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

**నడికూడ,జనవరి 5 (జనం సాక్షి):**హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం బహుకరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు బోయినపల్లి రాధా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం లక్ష్యంగా స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేశామని, హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను ఎంపిక చేసుకుని అవసరం ఉన్న వస్తువులను బహుకరించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అవసరమైన సుమారు 15వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టంను హనుమకొండ జిల్లా మాజీ విద్యాశాఖ అధికారి కంకట నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు రాధా చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల పక్షాన స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీకి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, జనవరి 5(జనం సాక్షి):** మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని బాపునగర్ గ్రామంలో తమతో చదువుకున్న పదవ తరగతి మిత్రుడు మల్లం కిషోర్ తండ్రి మల్లం రమేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఒక క్వింటాల్ బియ్యంతో పాటు రూ.2 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు కొర్ర మోహన్, శ్రీనివాస్, శ్రీ పాల్, భాస్కర్, లెలిన్, ప్రశాంత్, రఘు, రాజు, రాకేష్, అనిల్, రాజు, సుధాకర్, శ్రీను, దయాకర్, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన బాధితుల నుండి మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ ఈస్ట్, జనవరి 05 (జనం సాక్షి**వరంగల్ ఆర్యవైశ్య ఉన్నత పాఠశాల 1960 – 70 పదవ తరగతి బ్యాచ్ ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రామన్నపేటలోని వేడుకల మందిరంలో జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత మిత్రులంతా ఒకచోట కలుసుకొని బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ .రాధ "వృద్ధులు మానసిక ప్రశాంతత" అనే అంశంపై ప్రసంగించారు. వృద్ధులు మానసికంగా దృఢంగా, ప్రశాంతంగా ఎలా ఉండాలో వివరించారు. విద్యార్థులు వారి గురువులైన రామలింగం ని మరియు బాలరాజు ని సన్మానించారు. ఈ సమ్మేళనంలో విద్యార్థులు మహాబలేశ్వర్, ఆనంద్, నాగేశ్వరరావు, లింగమూర్తి, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, సుధాకర్ ,గోపాల్ రావు, గోపీనాథ్, విశ్వేశ్వరరావు, నర్సింగం, నరసింహారావు, సుబ్రహ్మణ్యం, సంపత్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 47 దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం శాఖల వారిగా 350 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ వచ్చే వారంలోపే పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నారని, అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. చాలా శాఖల్లో పెండింగ్ అధికంగా ఉందని, దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

### గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



**చెన్నారావుపేట, జనవరి 5 (జనం సాక్షి):** చెన్నారావుపేట గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన దొంతి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులుగా ఎన్నికైన మాచర్ల ఎల్లగౌడ్, గోడిశాల సురేందర్ గౌడ్ లను గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సహకార సంఘం( గౌడ సంఘం) ఆధ్వర్యంలో కుల పెద్దలు తాళ్లపెల్లి కొమ్మా లు గౌడ్, దొంతి వీరయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు జోరు మల్లయ్య గౌడ్, అధ్యక్షులు జోరు వీరయ్య గౌడ్, కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్ లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సంకటి చంద్రమౌళి గౌడ్, కమిటీ సభ్యులు ధోనికెల రమేష్ గౌడ్, ననుమాస నరసయ్య గౌడ్, తాళ్లపల్లి చంద్రమౌళి, రమేష్, బోనగాల శ్రీనివాస్, రంజిత్ గౌడ్,సతీష్, కారుపోతుల వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై శిక్షణ శిబిరం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియాలోని వివిధ సింగరేణి గనులలో పనిచేస్తున్న ఐదు సంవత్సరాల లోపు ఉన్న జనరల్ అసిస్టెంట్లు,బదిలీ వర్కర్లకు ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అంశంపై వృత్తి శిక్షణ కేంద్రంలో రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,రక్షణ చర్యలను ఎల్లవేళలా గుర్తుంచుకొని పని చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని, శిక్షణ తరగతులు ఉద్యోగులకు తమ పనిలో నైపుణ్యం పెంపొందించుకునేందుకు ఉపయోగపడతాయని సూచించారు.రక్షణే ప్రథమం,రక్షణ ఎల్లప్పుడూ అనే నినాదంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్,ఎస్ఒటు జిఎం సత్యనారాయణ,గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమరయ్య, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్,వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ కమ్రుద్దీన్,సిమ్ టార్ డీజీఎం విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాలకవర్గానికి ఘన సన్మానం

**కడెం: జనవరి 5(జనం సాక్షి)** మండలంలోని పెద్ద బెల్లాల్ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పంచాయతీ సర్పంచ్ ఈదుల తిరుపతి మరియు ఉప సర్పంచ్ తక్కల్ల రమ్య రవీందర్ వార్డు సభ్యులకు మర్రిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ హాజరయ్యారు. సందర్భంగా పాఠశాలకు సంబంధించిన సమస్యలైన ప్రహరీ గోడ మరియు గేటు నిర్మాణం పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడానికి ఉపయోగించే జిరాక్స్ మిషన్ కావాలని విన్నవించగా విద్యార్థుల పరీక్షలకు ఉపయోగపడే జిరాక్స్ మిషన్ కొరకు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కలిసి తక్షణమే జిరాక్స్ మిషన్ కొనిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,వార్డు సభ్యులు తాడికొండ వెంకటేష్, అంతర్పుల నరసయ్య, కొమ్ము సంపత్ ఉపాధ్యాయులు రాజేశ్వర్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుజ్జుల సురేష్ ఉన్నారు

## శాస్త్రీయ విద్యకై ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలి



### హనుమకొండలో పీడీఎస్ యూ విద్యార్థుల భారీ ప్రదర్శన..

**హనుమకొండ ప్రతినిధి జనవరి 5 (జనం సాక్షి) :**శాస్త్రీయ విద్యకై ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని పీడీఎస్ యూ నాయకులు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం హనుమకొండ ఏకశిలా పార్క్ నుండీ కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ కాలేజ్ గ్రౌండ్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్య వక్తలుగా పి.డి.ఎస్.యూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి.ప్రసాద్,సాధినేని వెంకటేశ్వరరావు, ప్రగతిశీల మహిళ సంఘం జాతీయ నాయకులు వి.సంధ్య హాజరై మాట్లాడుతూ పీ.డీ.ఎస్.యూ అర్ధం శతాబ్దం పై గా తెలుగు రాష్ట్రాలల్లో విద్యార్థుల గొంతుగా సమరశీల పోరాటాలను నిర్వస్తూ విద్యార్థుల హక్కుల కోసం పనిచేస్తున్నదని అన్నారు. జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీ.డీ.ఎస్.యు ఐదు దశాబ్దాల కాలంగా దేశంలో శాస్త్రీయమైన, సమానమైన విద్యా విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ మహోజ్వలమైన చరిత్రను నిర్మించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు,జన్నారాపు రాజేశ్వర్,డి.శ్రీకాంత్,మంద నవీన్, సంతోష్.రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆర్.గౌతమ్ కుమార్,జి.మస్తాన్, జగజెంపుల తిరుపతి,డి.ప్రణయ్ కుమార్, కే.శ్రీనివాస్, మామిడాల ప్రవీణ్, కోశాధికారి కె. రానా ప్రతాప్, ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజు, అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్,మర్రి మహేష్, రాష్ట్ర నాయకులు మాదారపు నాగరాజు, తీగల శ్యామ్, ఎస్.కె.ఆసిఫ్, కే.ఝూన్సీ, దీపాలక్ష్మి, గడ్డం గౌతం, రెడ్డి చరణ్,గణేష్, పోలే పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా

### స్కూల్ బస్సులను తనిఖీ



**ములుగు బ్యూరో,జనవరి05(జనం సాక్షి):**రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమ వారం రోజున రవాణాశాఖ అధికారులు భారాగాడి శ్రీనివాస్ మరియు యారబోలు వినోద్ రెడ్డి ములుగు జిల్లా కేంద్రంలో గల పాఠశాలలో స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది. అలాగే పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ గురించి రోడ్డు భద్రత గురించి వాహనాలు నడిపేప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. మరియు రోడ్ సేఫ్టీ కి సంబంధించిన ప్రార్థన చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులతో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్

### వివిధ విభాగాలకు చెందిన 90 ఫిర్యాదుల స్వీకరణ

### ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్



**వరంగల్ ఎంజీఎం, జనవరి 5(జనం సాక్షి)** :ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు .సోమవారం ప్రజా వాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా..టౌన్ ప్లానింగ్45 ,ఇంజనీరింగ్22,రెవేన్యూ15,హెల్త్ శానిటేషన్5,నీటి సరఫరా2,హార్టికల్టర్1 మొత్త ంగా 90 వినతులు స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ, సి హెచ్ ఓ రమేష్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు సమ్మయ్య ,టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### గ్రామ సర్పంచ్ వారణాశి మౌనిక అజయ్



**రేగొండ,జనవరి 05( జనం సాక్షి):**పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని రేగొండ గ్రామ సర్పంచ్ వారణాశి మౌనిక అజయ్ అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని నాల్గవ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు భాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలకు అందించే కోడిగుడ్లు పాలు, బాలామృతాన్ని ఎప్పటికప్పుడు సక్రమంగా పంపిణీ చేయాలని సిబ్బందికి తెలిపారు. అంగన్వాడి టీచర్ నామాల రజిత ఆధ్వర్యంలో గర్భిణీలు బాలింతలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్దండి నరేష్, గ్రామ కార్యదర్శి తుల్జారాణి,అంగన్వాడీ ఆశ శ్రీలత, ఏఎన్ఎం యాదలక్ష్మి,ఆశ వర్కర్లు హసీనా, సుభద్ర,రజిత, ఇంద్రాదేవి,కానిస్టేబుల్ డి. మౌనిక వివో సంఘం అధ్యక్షురాలు రాధిక, బాలింతలు , తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో నిరుపేద మహిళ మృతి



**చెన్నారావుపేట, జనవరి 5(జనం సాక్షి):** చెన్నారావుపేట నంబర్ వన్ కాలనీకి చెందిన మట్టేవాడ ఇస్మాయిల్ భార్య రజిత (40) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందింది. ఈమె గత మూడు నెలల నుండి అనారోగ్య కారణంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటుంది. గత 4 రోజుల నుండి ఆరోగ్యపరిస్థితి విషమించడంతో ఎంజిఎం ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందింది.రెక్కాడితే కాని డొక్కాడని స్థితిలో నాటి నుండి నేటి వరకు తన శక్తి మేరకు ఆమె చికిత్స కోసం ఆసుపత్రుల్లో డబ్బులను ఖర్చు చేశాడు. భార్య అంత్యక్రియలు నిర్వహించడానికి భర్త చేతిలో కనీసానికి చేతిలో చిల్లి గవ్వలేదని గ్రామస్తుల వద్ద రోదించాడు. చలించి స్పందించిన గ్రామస్తులు హెల్పింగ్ హాండ్స్ అనే వాట్సప్ గ్రూప్ ద్వారా ఎవ్వరికి తోచిన సహాయం వారు చేయాలని నిర్ణయించుకొని అంత్యక్రియల కార్యక్రమానికి రూ. 11 వేల 500 పోగు చేసి మృతురాలి భర్త, కుమారుడు, కూతురికి అందరి సమక్షంలో ఆర్థిక సహాయంగా అందించారు. అంతేకాక అంత్యక్రియల కార్యక్రమంను గ్రామస్తులు ముందుండి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బర్ల దేవదాస్, కొంకటి రమేష్, కందిక సునీల్ కుమార్ సాదు నర్సింగ రావు, పసునూరి యాకోబు, జంగిలి రాజు, జంగిలి ఏసోబు, తాళ్ళ యాకయ్య, సాదు రాజు, మాదాసి ప్రవీణ్, బర్ల స్వామి, బర్ల ప్రభాకర్, శీలం శ్రీనివాస్, పసునూరి బాబు, బొక్కల ఎల్ల స్వామి, పసునూరి స్వామి, టేకుల చిన్ని, జంగిలి యాకయ్య, బారపాక మల్లయ్య, జంగిలి రాజేష్, బారపాక నవీన్, సింగిరెడ్డి అనిల్, మందుల సాగర్, తాళ్ల అజయ్, బొక్కల రాజు, మాదాసి కుమారస్వామి, నర్మేట యాదగిరి, ఆకులపల్లి రమేష్, తీగల అశోక్, పందిర్ల రాజేందర్, కొంకటి రవి, మాదాసి శంకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసి తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని ఇంటి ముందు ధర్నా



**కాసిపేట, జనవరి 5 : ( జనం సాక్షి)** భూమి ఇస్తామని చెప్పి మోసం చేసి తీసుకున్న రూ.20 లక్షల డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కాసిపేట మండలంలోని దేవాపూర్ లో సీపతి రంజిత్ కుమార్ అనే వ్యక్తి ఇంటి ముందు మంచిర్యాల ఎంసీసీ శ్రీనివాస కాలనీకి చెందిన చీపిరిశెట్టి సుధాకర్ తన కుటుంబంతో ఆందోళనకు దిగారు. డబ్బులు తీసుకున్న సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు కుటుంబంతో సహా టెంట్ వేసి మరీ బైఠాయించి ధర్నాకు దిగారు. 2020లో సీపతి రంజిత్ కుమార్ భూమి అమ్ముతామని చెప్పి రూ.20 లక్షలు తీసుకొని మోసం చేశాడన్నారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగగా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మా కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని, డబ్బులు ఇచ్చే వరకు తిరిగి వెళ్లమని బాధిత కుటుంబీకులు సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించమని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు చేరుకొని పోలీస్ స్టేషన్ కు ఇరువురిని పిలిపించి మాట్లాడుతామని అప్పటి వరకు ఆందోళన విరమించాలని చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధిత కుటుంబీకులు చీపిరిశెట్టి సుధాకర్, అనసూర్యలు మాట్లాడారు. 2020లో శ్రీనివాస గార్డెన్ వద్ద భూమి ఉందని, భూమి అమ్ముతామని చెప్పి రూ.20 లక్షలు దేవాపూర్ కు చెందిన సీపతి రంజిత్ కుమార్ తీసుకున్నట్లు తెలిపారు. డబ్బులు ఇచ్చి రాయించుకున్న పత్రాలు, తిరిగి ఇస్తామని రాసి ఇచ్చిన మొత్తం పత్రాలను, ఒప్పంద పత్రాలు సాక్షాలతో సహా చూపించారు. సింగరేణిలో పదవి విరమణ పొందగా వచ్చిన డబ్బులను మొత్తం పిల్లల భవిష్యత్తు కోసం భూమి కొనుగోలు చేసేందుకు సీపతి రంజిత్ కుమార్ కు అందించినట్లు తెలిపారు. కాని భూమి ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని, తర్వాత మోసపోయామని గ్రహించినట్లు తెలిపారు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని చెప్పగా ఆసలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు కొండ వెంకటేష్, శృతి పాల్గొన్నారు.

## కొయ్యురు లో ముస్లిం సోదరుల గంధం ర్యాలీ

**మల్హార్,జనవరి 05(జనం సాక్షి)**మండల పరిధి లోనికొయ్యుర్ గ్రామంలో ముస్లిం సోదరులు గంధం ర్యాలీ కొయ్యుర్ నుండి బేగంపేట వరకు అంగరంగ వైభవంగా కుల మత భేదాలు లేకుండా కొయ్యుర్ ముస్లిం సోదరులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యురు ఉప సర్పంచ్ లాకావత్ సవేందర్, ఎండి కలి మోద్దీన్, గౌస్,ఎస్ కె గౌస్,కమల్, హబ్బు, అఫ్రోజ్, ఫెరోజ్, హోలీ,సమీర్, సోహెల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో యాసంగి వరి నాట్లు షురూ

### వ్యవసాయ పనుల్లో రైతన్నలు, కూలీలు బిజీబిజీ

**చెన్నారావుపేట, జనవరి 5 (జనం సాక్షి):** గ్రామాల్లో యాసంగి (రబీ) వరి నాట్లు షురూ అయ్యాయి. దీంతో రైతన్నలు, కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై బిజీబిజీగా కనిపిస్తున్నారు. గ్రామాలల్లో బోర్లు, వ్యవసాయ బావులు, తైబందీ ఖరారైన చెరువులు, కుంటల కింద రైతన్నలు యాసంగి వరి నాట్లకు శ్రీకారం చుట్టారు. రైతులు జోడెడ్లతో పొలాలను దున్నుతూ ట్రాక్టర్లతో దమ్ము కొట్టిస్తూ వరి నాట్ల కోసం జోడెడ్లతో గొర్రు తోలుతూ తమ పంట పొలాలను సిద్ధం చేస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటికే వరి నాట్లు మమ్మరంగా కొనసాగుతున్నాయి. అంతేకాక గ్రామాలల్లో ఎటు చూసినా రైతులు, కూలీలు ఎడ్లు, నాగళ్లతో, ట్రాక్టర్లతో వెళుతూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై కనిపిస్తున్నారు.



# కాసిపేట ఒకటో గని పై గేట్ మీటింగ్



**కాసిపేట జనవరి 05 (జనం సాక్షి )**మందమర్రి ఏరియాలోని కాసిపేట వన్ ఇంక్లైన్ గనిపై సోమవారం ాఅచిజ ..ంఎజఅ. ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. గని ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ అధ్యక్షతనఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ(సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్,మరియు సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, .బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్,చిప్ప నరసయ్య,పాల్గొన్నారు. ఏఐటీయూసీ(సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా మార్చి కార్మిక చట్టాలను బలహీన పరుస్తున్న ఈ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం. సింగరేణిలో కొత్త గనులు రావాలి. ఇప్పటివరకు కోయగూడెం సత్తుపల్లి బ్లాకులను ప్రైవేటు వాళ్లకు దారధతం చేసినారు. సింగరేణిలో కొత్త బాయిలు తీయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరపున డిమాండ్ చేసినారు. గోదావరిఖనిలో ఉన్న బాయిలను మూసి మెగా ఓసిగా చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సడీ సప్పుడు లేకుండా బొగ్గు బావులను జన్కో కంపెనీకి అప్పగించినారు. తాడిచెర్ల 2 గనిని జెన్కో కంపెనీకి అప్పజెప్పడానికి కుట్ర చేస్తున్నారు. సింగరేణి బ్లాకులు సింగరేణి కి దక్కాలని సింగరేణి కంపెనీ వేలంపాటలో పాల్గొనాలని ముఖ్యమంత్రిని కలిసి మెమోరాండం ఎమ్మెల్యే సాంబశివరావు,వాసిరెడ్డి సీతారామయ్య, మరియు నేను ముగ్గరం కలిసి ముఖ్యమంత్రిని విన్నవించుకోవడం జరిగిందని గత ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యం చేసుకున్నట్టు అదే చర్యను ఈ ప్రభుత్వం ఆచరిస్తూ అవలంబిస్తుంది. సింగరేణిలో సొంతింటి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలి. ఇన్కమ్ టాక్స్ ను రద్దు చేయాలి . ఇప్పటివరకు సింగరేణిలో పర్మినెంట్గా చైర్మన్ ఎవరిని నియమించలేదు నామమాత్రంగా నియమిస్తూ కార్మికుల సమస్యలను పక్కదారి పట్టిస్తున్నా సింగరేణి యాజమాన్యం. సింగరేణిలో 3,000 మంది కార్మికులు మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్నారు త్వరలో మెడికల్ బోర్డు పెట్టాలని కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగినది కావున తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ నాగేశ్వరరావు,వర్క్ మేన్ ఇన్స్పెక్టర్ జంజీరాల రంజిత్ కుమార్, ఎలక్ట్రికల్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ అశోక్ గారు,మెకానికల్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ గణేష్, మైనింగ్ స్టాప్ సెక్రటరీ సెగ్గం శంకర్, చింతం కిష్టయ్య,ఆవునూరి తిరుపతి, బియ్యాల రాజన్న, ఆంజనేయులు గారు. ఆడెపు రవీందర్. సాగర్,. మీడియా ఇన్చార్జ్ పాషా గారు. కుమ్మరి కుంట మహేష్ . మైన్స్ కమిటీ .సేఫ్టీ కమిటీ. నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మగౌరవమే ప్రభుత్వ లక్ష్యం: ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఆడే గజేందర్



**సోనాల జనవరి 5,జనం సాక్షి:**పేదలు ఆత్మగౌరవంతో ఇందిరమ్మ ఇళ్లలో జీవించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు.సోనాల మండలం గుట్ట పక్క తండాకు చెందిన మట్ట షేర్ సింగ్, అరుణ బాయికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను ఆడే గజేందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటంతో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, గత పదేళ్లలో పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వకుండా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్ల జాతర కొనసాగిందని, 2024 తర్వాత మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల జాతర ప్రారంభమైందని అన్నారు.పేద ప్రజలు గౌరవంగా జీవించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పేద ప్రజలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.అనంతరం గ్రామ ప్రజలు ఆడే గజేందర్ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వినోద్,సర్పంచులు శ్రీరామ్, లక్ష్మణ్, పూజా సంగ్రామ్, సోనాల పట్టణ అధ్యక్షుడు అనిల్,సీనియర్ నాయకులు గాజుల పోతన్న, కసిరె పోతన్న, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పోశెట్టి, బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జూంగాల భోజన్న, మాజీ సర్పంచ్ రాందాస్,నాయకులు మాధవ్ రావ్ పటేల్, అమృత రావ్, శంకర్, బాలాజీ, జ్ఞానేశ్వర్, వినోద్, సోమన్న, ప్రకాష్, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, కృష్ణ, అంకుష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**సోనాల జనవరి 05 జనం సాక్షి**బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, జిల్లా పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు ఉదయం ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు వదిలిన నిర్వర్తిస్తున్నటువంటి 2012 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్(35) కు ఈరోజు ఉదయం ఇచ్చోడ లో మన స్వగృహం నందు గుండెపోటు రావడంతో, ఇచ్చోడ నుండి ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించే క్రమంలో హాస్పిటల్ నందు పరమపదించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే తన స్వగ్రామం సోనాల మండలం సంపత్ నాయక్ తండ నందు జరుగుతున్న అంతః క్రియలలో పాల్గొని కానిస్టేబుల్ పార్తివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. స్వర్గస్తులైన కానిస్టేబుల్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తక్షణ సహాయర్థం అంతః క్రియల ఖర్చులకై కుటుంబ సభ్యులకు 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు వ్యవస్థ అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐలు డి గురు స్వామి, ఎం ప్రసాద్, ఎస్సైలు సాయన్న, సంజయ్ కుమార్, శ్రీ సాయి, పోలీసు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గిన్నెల సత్యనారాయణ, తోటి పోలీసు మిత్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వేణుగోపాలకృష్ణకు నిర్మల్ చిత్రకారుల పురస్కారం



**నిర్మల్ బ్యూరో, జనవరి05,(జనంసాక్షి)**ప్రముఖ వైద్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఉత్తమ వైద్యునిగా, ప్రజారోగ్య సేవల్లో విశేషమైన కృషి చేసి సమాజంలో మంచి గుర్తింపు పొందారు. ఆదిలాబాద్, ఉట్నూర్, ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సూపరింటెండెంట్గా విధులు నిర్వర్తిస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రశంసలు పొందారు. ఆయన సేవలను గుర్తించిన వివిధ సంస్థలు ఇప్పటివరకు 30కి పైగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులను ప్రదానం చేశాయి.వైద్య రంగంతో పాటు కళారంగంలోనూ డాక్టర్ వేణుగోపాలకృష్ణ తనదైన ముద్ర వేశారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన ప్రేమతో నాన్న చిత్రానికి ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడిగా నంది పురస్కారాలతో పాటు పలు రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయి,ఇటీవల చిత్రకళల పట్ల ఆసక్తి కలిగిన కళాకారులను ప్రోత్సహిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల్లో కళా చైతన్యం, అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కళా రంగానికి అందిస్తున్న సేవలను గుర్తి స్తూ నిర్మల్ చిత్రకారుల సంఘం డాక్టర్ నిర్మల్ చిత్రకారుల పురస్కారం ప్రదానం చేశారు.

## మానుకోట ప్రజలను సుభిక్షంగా చూడాలి



**గూడూరు,జనవరి 05(జన ంసాక్షి):**మహ బూబాబాద్ జిల్లా గూడూరు మండల ంలోని దమరావంచ వట్టివాగు సమీపంలో ఉన్న ప్రసిద్ధ మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని టీపీసీ సీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి సోమవారం దర్శించు కున్నారు.ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డికి ఆలయ పూజారులు దారం సిద్దు,తాటి సుధాకర్,వాసం రమేష్,కోర్స గోవర్ధన్ ,దారం నరేశ్,పోతయ్య,బుచ్చమ్మ,భద్రమ్మ,లు ఆయనకుఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి,మానుకోట ప్రజలు సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని దేవతలను ప్రార్థించారు.అనంతరం మాట్లాడుతూ, సమ్మక్క?సారలమ్మ ఆశీస్సులతో జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.రెడ్యాల గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు ఎగుమతులపై ద్రుష్టి పెట్టాలి

### అపెడా ప్రతినిధి షేక్ అబ్దుల్ ఖాదర్

**బెల్లంపల్లి, జనవరి 5, (జనంసాక్షి)**మామిడి రైతులు ఎగుమతులపై ద్రుష్టి సారిస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చని అపెడా ప్రతినిధి షేక్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం చిత్తపూర్ గ్రామంలో మామిడి రైతులకు ఎగుమతులపై ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మామిడి పంటకు మార్కెట్ సౌకర్యం లేదని రైతులు బాధ పడవద్దని అన్నారు. అపెడా ఆధ్వర్యంలో మామిడి రైతులు తమ పంట ఉత్పత్తులను మనదేశంలోని ఇతర ప్రాంతాలకే కాకుండా విదేశాలకు ఎగుమతి చేసి అధిక లాభాలు సాధించవచ్చని సూచించారు. అపెడాలో రైతు 500 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని, ఎగుమతి అనుమతులకై జీఎస్టీతో కలిపి ఏడు వేల రూపాయలు చెల్లిస్తే ఎగుమతి లైసెన్స్ అందిస్తామని అన్నారు. ఎగుమతి కోసం పంటను క్యారీ బ్యాగులో భద్రపరచాలని అన్నారు. భద్రపరిచిన పంట ఉత్పత్తి ఉద్యానవన అధికారులు పరిశీలించిన పిదప ఎగుమతికి అర్హత సాధిస్తే అట్టి ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడం వల్ల రైతులు లాభాల బాట పడుతారని అన్నారు. మామిడి పంట దిగుబడి కోసం సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు. క్యారీ బ్యాగులు రైతులకు 50 శాతం సబ్సిడీతో రైతులకు అందించనున్నామని అన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఎగుమతులపై అవగాహనా పరిచారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారిణి అనిత, హార్టికల్చర్ టెక్నికల్ తిరుపతి, నెన్నెల హార్టికల్చర్ ఆఫీసర్ అరుణ్ కుమార్, మంచిర్యాల హార్టికల్చర్ ఆఫీసర్ సహజ, బెల్లంపల్లి హార్టికల్చర్ ఆఫీసర్ అర్చన, చెన్నూర్ హార్టికల్చర్ కళ్యాణి, నెన్నెల వ్యవసాయ అధికారిణి సృజన, హెచ్ఈఓ కుమార్ రైతులు పాల్గొన్నారు.



## స్టేట్ లెవెల్ కుంగ్ ఫు, కరాటే పోటీల్లో సీఓఈ విద్యార్థుల ప్రతిభ



**బెల్లంపల్లి, జనవరి 5, (జనంసాక్షి)**తెలంగాణ స్టేట్ లెవల్ కుంగ్ ఫు, కరాటే పోటీల్లో బెల్లంపల్లి సీఓఈ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభచాటి పతకాలు సాధించారు. ఆదివారం చెన్నూర్ పట్టణంలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవల్ కుంగ్ ఫు, కరాటే పోటీల్లో తైక్వాండో విద్యార్థులు పలు పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ విజయ సాగర్ తెలిపారు. కలర్ బెల్ట్ విభాగంలో అర్జున్ ప్రసాద్ బంగారు పతకం, శ్రీమాన్ వెండి పతకం, మనోజ్ కాంస్య పతకం సాధించారని వివరించారు. బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఇప్ప శ్రావణి బంగారు పతకం, బ్లాక్ బెల్ట్ విభాగంలో లౌద్యం శ్వేత వెండి పతకం సాధించారని, పురుషుల బ్లాక్ బెల్ట్ విభాగంలో బొల్లం మనోజ్ బంగారు పతకం, గ్రాండ్ ఛాంపియన్ షిప్ సొంతం చేసుకున్నాడని వివరించారు. వీరిని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అభినందించి పలు సూచనలు చేశారు. తైక్వాండో నేర్చుకునే విద్యార్థులకు నకిలీ శిక్షణ కేంద్రాలను గుర్తించాలని, పలు ప్రాంతాల్లో నకిలీ శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నారని, నకిలీ శిక్షణ కేంద్రాల్లో ఇచ్చే సర్టిఫికెట్లకు ఒలంపిక్ అసోసియేషన్ కు ఎలాంటి సంబంధం ఉండదని, దీనిని గమనించి శిక్షణ పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో తైక్వాండో ప్రెసిడెంట్ సిద్దమల్ల చిరంజీవి, కార్యదర్శి బోగే రాజేష్, సీఓఈ సిబ్బంది పాల్గొన్నారు

## 32 గ్రామపంచాయతీ సర్పంచులకు సన్మానం



**సారంగాపూర్,జనవరి5(జనం సాక్షి)** నూతనంగా ఎన్నికైన 32 గ్రామపంచాయతీ సర్పంచులకు ఎంపీడీవో లక్ష్మి కాంతారావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, సూపరిండెంట్ సన్మానించారు. సోమవారం సారంగాపూర్ మండల్ పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో రైతు వేదికలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం 32 గ్రామపంచాయతీల సర్పంచులను అధికారులు సన్మానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూడాలని ఎంపీడీవో సూచించారు. ఇందిరమ్మ ఇల్లు వాటి నిర్మాణ పనులు పూర్తిగా అర్థమయ్యేలా సమాచారం అందించాలని తెలిపారు. గ్రామసభలు నిర్వహించుకుని గ్రామ అభివృద్ధికి ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్యారాణి, ఏపిఎం మాధురి, హౌసింగ్ డీఈ గంగాధర్, ఏపీవో పోశెట్టి, ఎంఈఓ మహేందర్, వివిధ శాఖల ఏఈలు, జిపిఓ లు ఎంపీడీవో సిబ్బంది సర్పంచులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**కౌటాల డిసెంబర్ 05 జనం సాక్షి** పరీక్షలలో విద్యార్థులు రాణించాలని అడిషనల్ కలెక్టర్ ఇంచార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. కౌటాల మండల కేంద్రంలో సోమవారం ఆయన సందర్శించారు .ప్రైవేట్ పాఠశాల శ్యామ్ మోడల్ పాఠశాలలోని లైబ్రెరీ, వసతులు, పాఠశాల రికార్డు లను పరిశీలించారు.అనంతరం బోధంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ వసతులను, విద్య బోధన సామర్థ్యాలను పరిశీలించి,తరగతి గది విద్య బోధన గురించి విద్యార్థులను అడగడం జరిగింది. విద్యార్థులు పరీక్షలలో మరింత రాణించేందుకు విద్యార్థులను సన్నధం చేయాలనీ ప్రధానోపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, మండల విద్యాధికారి గావుడే హన్మంతు,సెక్రటరీ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేర సంఘ సభ్యులు సర్పంచ్‌కు సన్మానం



**సారంగాపూర్,జనవరి5(జనం సాక్షి)** సారంగాపూర్ మండల కేంద్రంలో మేర సంఘ సభ్యులు సోమవారం సారంగాపూర్ సర్పంచ్గా గెలుపొందిన కునేరు భూమన్న మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం అధ్యక్షుడు కర్నే నాగేశ్వర్ ఉపాధ్యక్షులు మోహన్ క్యాషియర్ సప్తె సంజీవ్,కరుణాకర్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంపై అవగాహనా




**బెల్లంపల్లి, జనవరి 5, (జనంసాక్షి)**సహజ వ్యవసాయంపై సోమవారం బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ పాల్గొని సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం నేషనల్ మిషన్ ఆన్ నేచరల్ అగ్రికల్చర్ స్కీం క్రింద 2025-26 లో చంద్రవెల్లి గ్రామాన్ని ఎంపిక చేశామని అన్నారు. ఈ గ్రామంలోని 125 మంది రైతులకు ఒక్కొక్కరిచే ఒక ఎకరాన్ని సహజ ప్రద్ధతిలో వ్యవసాయం చేయడంలో మెలుకువలు, సూచనలను, అందిస్తామని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్తలతో కలిసి గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రైతులు సిఫారసుకు మించి ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు అని, తద్వారా వారి ఆరోగ్యం తో పాటు నేల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారన్నారు. పర్యావరణం కూడా పాడు అవుతుందని తెలిపారు. ఈ సహజ వ్యవసాయ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. కేవీకే శాస్త్రవేత ప్రియా సుగంది మాట్లాడుతూ రైతులు రైతు స్థాయిలో జీవామృతం, బీజామృతం, అజ్ఞాస్త్రం తయారీ విధానాలను రైతులకు వివరించారు. ఏడిఏ బెల్లంపల్లి రాజానరేందర్ రైతులకు సహజ వ్యవసాయం వలన రైతులకు, నేలకు జరిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలుముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజకుమార్, ఏఈఓ బెల్లంపల్లి సీహెచ్ తిరుపతి, వివో అధ్యక్షురాలు, రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్



**వరంగల్ ఈస్ట్, జనవరి 05 (జనం సాక్షి)**వరంగల్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్,టిఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆదేశాల మేరకు, వర్ధన్నపేట తాలూకా కార్యవర్గ సమావేశం తాలూకా అధ్యక్షులు దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, అందులో భాగంగా పెండింగ్ బిల్లు లను వెంటనే మంజూరు చేయాలని, బకాయి పడిన డిఏలను వెంటనే విడుదల చేయాలని,పిఆర్సి వెంటనే అమలు చేయాలని ఉద్యోగుల సమస్యలతో పాటు పెన్షనర్ల మరియు నాలుగో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కరించాలని వారు అన్నారు. జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం మాట్లాడుతూ సంఘ బలోపేతానికి ప్రతి సంఘ సభ్యుడు పాటుపడాలని ,యధావిధిగా సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కారణాలు ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య కార్యదర్శి భాను ప్రకాష్ టీఎన్జీవోస్ జిల్లా సహాయ కార్యదర్శి సునీత నాయర్ ప్రచార కార్యదర్శి గణేష్ తాలూకా కార్యదర్శి రవికుమార్ యూనిట్ నాయకులు విజేందర్ ఐలయ్య కొండేటి కుమార్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ నాయకులు మధు సలీం యాకుబ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వర్ధన్ పేట ఏరియా హాస్పిటల్ నర్సింగ్ యూనిట్ నూతనంగా ఏర్పాటు చేశారు అధ్యక్షురాలిగా సంధ్యారాణి ని ఎన్నుకోవడం జరిగింది.

## ప్రభుత్వ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలి




### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ ప్రతినిధి జనవరి 5 (జనం సాక్షి) :ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేకాధికారులు నెలలో రెండు సార్లు తప్పని సరిగా తనిఖీ చేయాలని, టీచర్లు లేకుండా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వినాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మండల ప్రత్యేకాధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమం అనంతరం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టె (కంప్లైంట్ బాక్స్) తప్పనిసరిగా ఉండాలని దానికి సంబంధించిన తాళం ప్రత్యేక అధికారి వద్ద మాత్రమే ఉండాలన్నారు. వసతి గృహాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను పర్యవేక్షించాలన్నారు. వసతి గృహాల్లో ప్రధానంగా విద్యా, ఆరోగ్యం, శానిటేషన్ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా పరిశీలించాలన్నారు. వసతి గృహాల తనిఖీ సందర్భంలో మండల ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి బోజనం చేయాలన్నారు. వారి సమస్యలను విని అక్కడికక్కడే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చలి తీవ్రత నేపథ్యంలో నారుమడులకు రక్షణ చర్యలు తీసుకోవాలి

## వ్యవసాయ అధికారి పద్మ



**భీమదేవరపల్లి:జనవరి 05 (జనం సాక్షి):** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చలి తీవ్రత అధికంగా ఉన్నందున రైతులు నారుమడులకు తప్పనిసరిగా రక్షణ చర్యలు తీసుకోవాలని భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారులు సూచించారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పొలాలను సందర్శించి రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. యాసంగి సీజన్‌లో చలి ప్రభావం ఎక్కువగా ఉండటంతో నారు సరిగా పెరగకపోవడం ఆకులు పసుపు లేదా ఎరుపు రంగులోకి మారడం కొన్నిసార్లు నారు పూర్తిగా చనిపోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎల్.పద్మ రైతులకు తెలిపారు.
ఈ సమస్యలు తలెత్తకుండా సాయంత్రం వేళల్లో నారుమడిలోని నీటిని పూర్తిగా తీసివేసి పగటి సమయంలో వెచ్చని నీటిని నిల్వ చేయాలని సూచించారు.జింక్ లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడితే,లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున జింక్ సల్ఫేట్ కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.నారు ఆరోగ్యంగా పెరగాలంటే యూరియా వాడే సమయంలో ఒక కిలో యూరియాకు రెండు గ్రాముల చొప్పున కార్బెండాజిమ్ మరియు మాంకోజెబ్ మిశ్రమ మందులను కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అలాగే కాండం తొలుచు పురుగు నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరా నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలని తెలిపారు.చలి తీవ్రత ఎక్కువగా ఉండి మంచుతో కూడిన వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నందున అగ్గి తెగులు వంటి వ్యాధులు ఆశించకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ కమలహాసన్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని ఫోటో ప్రతి గ్రామ పంచాయితీలల్లో తప్పనిసరి



**నల్లబెల్లి, జనవరి 05 (జనంసాక్షి):** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను ప్రతి గ్రామ పంచాయితీలల్లో తప్పనిసరిగా పెట్టాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నరేంద్ర మోడీ ఫోటోను ప్రతి గ్రామ పంచాయతీలలో పెట్టాలని సూపర్డెంట్ అబిద్ ఆలీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను ఏ విధంగానైతే పెడుతున్నారో అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను కూడా పెట్టాలని కోరారు. లేనియెడల మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో నరేంద్ర మోడీ ఫోటోను పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వరరావు, వల్లే పర్వతాలు, మండల నాయకులు మురికి మనోహర్, ఓదెల అశోక్, ఉట్కూరి చిరంజీవి, తిమ్మాపురం శివ, రమేష్, నవీన్, మధు, రవి పాల్గొన్నారు.

## పిఆర్టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తగూడ జనవరి 5 జనం సాక్షి:** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మండల వనరుల కేంద్రం లో పి ఆర్ టి యు టి ఎస్ కొత్తగూడ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను కొత్తగూడ మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు నిరంతరం కృషి చేస్తోందని సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు ,డిఏలు, పిఆర్సి ఈ సమస్యలు పరిష్కారం కాకుంటే ఉద్యమ బాట పడతామని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి లక్ష్యంగా సంఘం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహించిన గుమ్మడి లలిత, కుంజ అరుణ ,పి దివ్య ను ఈ సందర్భంగా మండల విద్యాధికారి, సంఘ బాధ్యులు ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో ఇర్ప చంద్రయ్య అధ్యక్షులు, సువర్ణ పాక కృష్ణ ప్రధాన కార్యదర్శితో పాటు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులసం శ్రీలత, రాష్ట్ర బాధ్యులు డి అంజయ్య ,పి దివ్య, ఈ బాబురావు,రామయ్య, సంపత్ రావు, రామస్వామి, మండల సంఘ బాధ్యులు వాసం పాపయ్య ,జాడి ప్రభాకర్, గుమ్మడి లలిత, నరసయ్య, రామ్ చందర్, రమణయ్య,శంకరయ్య, సమయ్య,అశోక్, సారంగపాణి,నాగయ్య అనసూయ, అరుణ, సరిత, జమున, హిమబిందు, లక్ష్మయ్య, దేవేందర్,నామాల మోహన్,వీరస్వామి పిఆర్టియు సభ్యులు పాల్గొన్నారు.



## ఎంజిపి పెద్దాపూర్ బాలికలు ప్రతిభ చాటారు



**ఆత్మకూరు, జనవరి 5 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాల విద్యార్థులు చదువులోనే గాక ఆటల్లోనూ రాణిం చారు. పరకాల లో నిర్వహించిన జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ లో ఎంజేపీ పెద్దాపూర్ విద్యార్థులు బంగారు, వెండి పతకాలు కప్ గెలిచి వారి ప్రతిభ ను కనబరిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత, కరాటే మాస్టర్సుమన్ఉపాధ్యాయునులువిద్యార్థులనుఅభినందించారు.

## ఉపాధ్యాయులు, ఉద్యోగుల అరెస్టు అక్రమం

**పాలకుర్తి, జనవరి 05(జనం సాక్షి)** 2024లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు విరమణ పొందిన పెన్షనరి ప్రయోజనాలను విడుదల చేయాలని ఆ సంఘాలు చలో అసెంబ్లీకి పిలుపునిస్తే ఆరెస్టు చేయడం ఆక్రమం అని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు అసెంబ్లీ ముట్టడికి ఇండ్ల వద్దనే ఆక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. పెండింగ్లో ఉన్న ఆర్థిక బిల్లులను విడుదల చేయకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తుంటే ఆక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బందించారని అన్నారు. అక్రమ అరెస్టును టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

## నూతన సర్పంచ్ ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం



**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 05 ( జనం సాక్షి ) :**మండలంలోని ఇప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతనంగా ఎన్నికయినా సర్పంచ్మందపురం రాణి అనిల్ ను,ఉపసర్పంచ్ లింగన బోయిన రాజును వార్డు సభ్యులను పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ప్రధానోపా ధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థిని విద్యార్థులచే పాఠశాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానం చేయనైనది. ఈ సందర్భంగా సర్పంచ్ మందపురం రాణి అనిల్ మాట్లాడుతూగ్రామ ప్రజలు మా పై ఉంచిన అపారమైన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తామని, గ్రామ భవిష్యత్తుకు పాటుపడుతాం అన్నారు ప్రతి సమస్యకు పరిష్కారంగా నిలిచి, ప్రతి వర్గానికి న్యాయం చేసి,ప్రతి ఒక్కరికి భరోసాగా నిలుస్తామని అన్నారు. గ్రామ చరిత్రలో మార్పు తీసుకొచ్చి గతానికి భిన్నంగా నిలుస్తామని, పాఠశాలను ఆదర్శ వంత మైన పాఠశాలగ తీర్చిదిద్దు తామని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మీ సేవ గ్రామానికి వెలుగై మీ పాలన అభివృద్ధి కి దారి చూపాలని, పాఠశాల అభివృద్ధి దోహద పడాలని కోరుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగనబోయిన రాజు, వార్డు సభ్యులు మంద లావణ్య, పిట్టల లావణ్య, లింగనబోయిన హరిష్మ, అన్నెపు కల్పన, పోలాస పద్మాకర్, నాగబండి సంతోష్, కత్తుల రాజయ్య,జీడీ సంజీవ, సింగపురం యాకలక్ష్మి, మంద మహేందర్, కత్తుల ఉపద్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంట పై రైతులకు అవగాహన సదస్సు



**నల్లబెల్లి, జనవరి 05 (జనంసాక్షి):** మండలంలోని కొండైల్ పల్లె గ్రామ రైతులకు ఉద్యాన్ శాఖ ఆధ్వర్యంలో మిర్చి పంటపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మిరుపలో వచ్చే నల్ల తామర, పురుగు పచ్చ దోమ, తెల్ల దోమ, వైరస్ లాంటి పలు రకాల తెగుళ్ళకు నివారణ పద్ధతులు ఎలా చేపట్టాలో వివరించారు. అనంతరం అతను మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే ఏవో రజిత మాట్లాడుతూ ఉద్యాన పంటను రైతులు సాగు చేసినట్లయితే ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో వంటి పంటలను రైతులు సాగు చేయడం వలన ఆర్థికంగా బలపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిని అల్లకొండ జ్యోతి, ఏవో త్రివేణి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ కర్ణాకర్, సర్పంచ్ స్వప్న నరేష్, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**పెద్దవంగర జనవరి 5 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో చిట్యాల అవుతాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ లు ముద్దసాని పారిజాత సురేష్, తోటకూరి శ్రీనివాస్, ఈదురు బుచ్చమ్మ, పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ తోనే మహిళలకు అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమని అన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపురం వినోద్, దాసరి మాహ లక్ష్మి గద్దల పరమేష్,వార్డు సభ్యులు, సురేష్ బాబు,చిలుక సంపత్, సబితా కుమార్, సోమలక్ష్మి, శ్రీధర్, శారద సతీష్, రేణుక రమేష్,సిఏలు రఘుపతి, కుమార్, మహేష్, సతీష్, రోహిత్ మురళి, యాకన్న మమత మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మర్రిమిట్టలో అంగన్వాడీ భవన నిర్మాణానికి ఘనంగా ప్రారంభం..

- **ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ బానోత్ పున్నం చందర్..**

**మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 5 (జనం సాక్షి) :** గ్రామీణాభివృద్ధిలో మరో కీలక మైలురాయిగా గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామంలో అంగన్వాడీ పాఠశాల భవన నిర్మాణానికి శుభారంభం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద మంజూరైన ఈ అంగన్వాడీ భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బానోత్ పున్నం చందర్ సంప్రదాయ పద్ధతిలో ముగ్గు వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ పున్నం చందర్ మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు పోషణ, భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ అంగన్వాడీ



భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో విద్యా మౌలిక వసతులు కీలకమని పేర్కొన్న ఆయన, ఈ భవనాన్ని నాణ్యత ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయని అధికారులు తెలిపారు. శాశ్వత భవనం ఏర్పాటుతో పథకాల అమలు మరింత సమర్థవంతంగా సాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ నీలిమ, సూపర్వైజర్ కళావతి, సీనియర్ అసిస్టెంట్ జయకృష్ణ, గ్రామ కార్యదర్శి గుగులోతు మధు, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటి సునీల్, గూడూరు మండల కాంగ్రెస్ మాజీ టౌన్ అధ్యక్షుడు సయ్యద్ కరీం పాషా, పీఆర్ఏఈ వర్క్ ఇన్స్పెక్టర్ రాధా రాజు, ఎర్రయ్య, జగన్, రమేష్, ట్రైన్, ముఖేష్, వెంకన్న, వెంకటేష్, బాలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోతుల వల్ల మనిషి ఆయుక్షీణం

బెడద రోజురోజుకు పెరుగుతుండటంతో ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త సర్పంచ్ లు బాధ్యతలు స్వీకరించి రోజులు గడుస్తున్నా సమస్యకు పరిష్కారం కనిపించడంలేదని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలోకి కొండెంగను తీసుకువచ్చినా కోతుల బెడద తగ్గలేదని, మరింత పెరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలోకి చొరబడి వస్తువులు ధ్వంసం చేయడం, పంటలకు నష్టం కలిగించడం వల్ల బాధలు తట్టుకోలేకపోతున్నామని తెలిపారు. కోతుల బెడద నుంచి గ్రామాలకు శాశ్వత విముక్తి కలిగించాలని సర్పంచ్ లను ఆయా గ్రామాల మహిళలు వృద్ధులు యువకులు కోరుతున్నారు.

## రైతులను దోచుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

**హనుమకొండ సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి..**




**హనుమకొండ ప్రతినిధి జనవరి 5 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లాలో వరిధాన్యం కొనుగోళ్ల సందర్భంగా తరుగు పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ జరిగిందని ఆధారాలతో పిర్యాదు చేసినా స్పందన లేదని, కోట్లల్లో జరిగిన ఈ దోపిడీపై ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించాలని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్లు , కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు కొంతమంది సహకారంతో జరుగుతున్న ఈ అక్రమాలపై విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు . తరుగు పేరుతో పెద్ద ఎత్తున ధాన్యం దోచుకుంటున్న విషయాన్ని ఒకరిపై ఒకరు నెపం మోపుకుంటూ తప్పించు కుంటున్నారని విమర్శించారు. వందల కోట్ల రూపాయల అవినీతి ఈ పేరుతో జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తరుగు పేరుతో అదనంగా దోచుకున్న ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతుల తరపున జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ,కార్యవర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, కర్రే లక్ష్మణ్, కొట్టెపాక రవి, మునిగాల భిక్షపతి, నాయకులు కొట్టే వెంకటేష్ , కుడిస్వామి, మునిగాల స్వామి, స్వరూప దేవరకొండ కొమురయ్య , బద్రుంబి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేయండి

మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పలుమార్లు ప్రకటించినప్పటికీ బాసర మాస్టర్ ప్లాన్ పనులు అమలు కావడం లేదని, కోట్లాదిమంది భక్తులు వస్తారని, బాసరఆలయ పునరనిర్మాణపనులు చేపట్టాలని కోరారు. ఇందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సానుకూలంగా స్పందించారు.

## గురుకుల విద్యాలయలలో ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోండి

**మరిపెడ జనవరి 5 జనం (జనంసాక్షి) :** గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని మరిపెడ మండల కేంద్రంలోని మరిపెడ గిరిజన సంక్షమ పాఠశాల ప్రిన్సిపాల్ సోమోజీ నాయక్ ఒక ప్రకటనలో కోరారు ఇంగ్లీష్ మీడియంలో 5వ తరగతి నుండి 9వ తరగతికి ప్రవేశ పరీక్ష కోసం సమీపం లోని మీసేవ ఇంటర్నెట్ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థిని విద్యార్థుల పాస్పోర్ట్ సైజ్ ఫోటో స్టడీ సర్టిఫైట్ కులము ఆదాయము ఆధార్ కార్డు ఉండాలని తెలిపారు దరఖాస్తు చేసుకునే గడువు 11/12/2025 నుండి 21/01/2026 వరకు గడువు ముగింపు ఉంటుంది అని గడువు తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## మృతుని కుటుంబానికి గౌడ్ సంఘం చిట్టి సభ్యులు ఆర్థిక సహాయం



**ఆత్మకూరు, జనవరి 5 (జనం సాక్షి) :**నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ధూపాటి సాంబయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఈ సందర్భంగా అతని కుటుంబానికి నీరుకుళ్ళ గౌడ్ సంఘం చిట్టి సభ్యులు ఆధ్వర్యంలో రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. సాంబయ్య కుటుంబానికి ఏళ్ల వేళలా అండగా ఉంటామని గౌడ్ సంఘ చిట్టి సభ్యులు తెలియజేశారు.

## నూతన సర్పంచ్ పాలకవర్గానికి సన్మానం

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు**

**మహదేవపూర్, జనవరి 5 (జనంసాక్షి) :** నూతన సర్పంచ్ హసీనాబో అక్బర్ ఖాన్. ఉప సర్పంచ్ శ్రీజ వార్డు సభ్యులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్. ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ మాట్లాడుతూ. ఐదు సంవత్సరాలు పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతుకృషి చేయాలని నూతన పాలక వర్గాన్ని కోరారు. అనంతరం



సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను పలు అభివృద్ధి పనులను ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబు సహకారముతో నిధులు తీసుకువచ్చి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి హరిజనవాడ హెచ్ఎం తిరుపతిరెడ్డి ప్రాథమిక పాఠశాల ఇంచార్జి హెచ్ఎం విజయలక్ష్మి ఉర్దూ పాఠశాల హెచ్ఎం సర్వర్ సుల్తానా రాజిరెడ్డి .సరిత. ప్రభాకర్ రెడ్డి. తిరుపతిరెడ్డి .మధు. దేవేందర్ రెడ్డి. సుధా సరిత దేవి హనిల్ కుమార్ లచ్చయ్య వీరేశం సమ్మయ్య .కిరణ్. అనిత .కవిత. కుమార్ కోటేశ్వర్ శ్రీనివాస్ .వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఆర్కేపురం వాటర్ ట్యాంక్ మరమత్తులు చేపిస్తున్న సర్పంచ్

**నూగూర్ వెంకటాపురం జనవరి 5(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ౕ పురం గ్రామంలో గత కొన్ని రోజులుగా ఎస్సీ కాలనీలో మంచి నీటి సమస్య తో ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారు. వాటర్ ట్యాంక్ కి కింది భాగంలో పైప్ లైన్ పగిలిపోవడంతో వాటర్ ట్యాంక్ పైకి నీళ్లు ఎక్కించకపోవడంతో ఆ ప్రాంతంలో మంచినీటి సమస్య ఏర్పడిందని గ్రామ ప్రజలు ఆ గ్రామ సర్పంచ్ కి తెలిపారు. ప్రజలు



సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ సంబంధిత మిషన్ భగీరథ జె ఈ శ్రీనివాస్ తో మాట్లాడి ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ దగ్గర ప్రధాన ప్రాబ్లం ఏంటి అనేది తెలుసుకున్నారు. అక్కడున్నటువంటి స్థానికుల సమాచారం మేరకు వాటర్ ట్యాంక్ కింద భాగంలో పైప్లైన్ పగిలిపోవడంతో దానిని మరమ్మతులకొరకు మిషన్ భగీరథ జె ఈ శ్రీనివాస్ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్ పురం సర్పంచ్ డి రమ్య,గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేందర్,పంచాయతీ సిబ్బంది బి సతీష్, ఎస్ వెంకటేష్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

**ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్ర మిశ్ర**



**ఏటూరు నాగారం, జనవరి 05 (జనం సాక్షి) :** సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు గౌరవ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐఏఎస్, ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (6) దరఖాస్తులు జె.వసంత రావు అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ ఏటూరునాగారం గారికి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యం.రాజ్ కుమార్ పరిపాలన అధికారి యం.సురేష్ బాబు, ఎస్.వో.(వో.డి) వి శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ యం.కొండల రావు జెడియం ఆర్ మహేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డిప్యూటి డి.ఎం.హెచ్.వో కొమురం ప్రభాకర్ పేసా కో-ఆర్డినేటర్ ఆలెం కిషోర్ జియాలజిస్ట్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ఐటిఐ ఏటూరునాగారం మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధ్యక్షుడిని నియమించాలి

**బీసీ సెల్ జిల్లా నాయకుడు తాటికొండ సంపత్ యాదవ్**



**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 04 ( జనం సాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామశాఖ అధ్యక్షుడిని నియమించాలని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా నాయ కుడు తాటికొండ సంపత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాటికొండ గ్రామంలో ప్రస్తుతం ఉన్న గ్రామ శాఖ అధ్యక్షుడు మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా ఖాళీగా ఉన్న గ్రామ శాఖ అధ్యక్షుడిని నియమించాలని కాంగ్రెస్ అధిష్టానంను కోరారు.గత కొన్ని సంవత్స రాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారికి అవకాశం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.పార్టీ కోసం మొదటి నుండి కష్టపడి పని చేసినవారికి అవకాశంకల్పిస్తే మరింత ఉత్సాహం గా పనిచేస్తారని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 5, (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందే లక్ష్మ తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్ కు చెందిన



చింతల లక్ష్మ తన భర్త చనిపోయారని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మ గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని వార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని, తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు.మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్షట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థినీలకు బహుమతుల ప్రదానం



**మహదేవపూర్, జన వరి 5 (జనంసాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో పుట్టలింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ మంథని వారి అధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయివ్యాస రచన పోటీలో భాగంగా కళాశాల నుండి 4 గురు విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం జేయడంజరిగింది.గత నెల డిసెంబర్ 28 నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన హైదరాబాద్ సియస్ బి.ఐఏయస్ అకాడమీ నందు 989 విద్యార్థిని లు పరీక్ష రాయగా దానిలో డిగ్రీ కళాశాల నుండి గుండ్లపల్లి. భూమిక బిజడ్ సీ .మూడవ సంవత్సరం విద్యార్థిని కీ బెస్ట్ వ్యాసరచనగా ఏంపిక అయినందుకు కన్సోలేషన్ రూ. 5000 వేలు.మూమెంటం గెలుచుకోవాలి. తర్వాత ది బెస్ట్ వ్యాసలుగా 100 మందిని ఏంపిక చేయగా దానిలో విద్యార్థినిలు ముగ్గురు ఏంపిక కావడం జరింగింది.కొండపల్లి గాంధారి,బి జడ్ సి తృతీయ సంవత్సరం, బోనగిరి అంజలి. ఎంపిసి .ద్వితీయ సంవత్సరం కుమ్మరి రజిత బిఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మూమెంటం తోపాటు పుస్తకాలతో బహుకరించడం జరిగింది. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ .మట్టిలో మాణిక్యం లాగా మన మారుమూల ప్రాంతం నుండి బహుమతులు పేరుపొందడం సంతోషని వ్యక్తంచేశారు. మహిళాఅధ్యాపకులు డాక్టర్ మాధవి.డాక్టర్ రజిత. రమ్య. కరీంబి .భాగ్యలక్ష్మ లను శాలువాతో అధ్యాపక అధ్యాపకేతర బృందం వారిని సన్మానించారు.

## మోటార్ సైకిళ్ల బహిరంగ వేలం

**పాలకుర్తి, జనవరి 05(జనంసాక్షి) :** పాలకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మోటార్ సైకిళ్లను బహిరంగ వేలం వేస్తున్నట్లు పాలకుర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న మండల కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్లో పలు కేసుల్లో పట్టుబడిన నాలుగు మోటార్ సైకిళ్లను బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఈ వేలంలో పాల్గొని కొనుగోలు చేయాలని కోరారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆర్థిక సమస్యలతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్కు చెందిన బొల్లవేని పరుశరాములు(42) అనే ఎలక్ట్రీషియన్ కు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలో గత నెల 31న తన భార్య పుట్టింటికి వెళ్లిందని దీంతో సమస్యలు పెరగడంతో తీవ్ర మనస్థాపానికి గురై తన నివాసం పై అంతస్తులో ఉన్న రాడ్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి బొల్లవేని కొమురమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి సీఐ డి. నరేష్ కుమార్ తెలిపారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు



**సారంగాపూర్,జనవరి5(జనం సాక్షి) :** సారంగాపూర్ మండలంలోని చించోలి బి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడలో పాల్గొన్నందుకు ప్రతి పాఠశాల నుండి 6 తరగతి నుండి 10 తరగతి వరకు విద్యార్థులు పాల్గొంటున్నారు. చించోలి బి హైస్కూల్లో జరిగే జిల్లాస్థాయి సెలక్షన్ కువివాలీబాల్ కబడ్డీ, కోకో నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు.

## కష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తాం : రామానుజ స్వామి



**నిర్మల్ బ్యూరో, జనవరి05 (జనంసాక్షి) :** స్థానిక ఆదర్శ్ నగర్లోని వశిష్ఠ హై స్కూల్లో రాష్ట్ర ప్రజ్ఞ వికాస్ఉట్రస్మా ఆధ్వర్యంలోసోమవారం పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన త్రిదండి దేవనాథ రామానుజ స్వామి మాట్లాడుతూ, సంపాదన కోసమే కాదు జ్ఞానం కోసం నేర్చుకోవాలన్న తపనతో చదువుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. లక్ష్యన్ని స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో కష్టపడి చదివితే తప్పక విజయాలు సాధించగలరని తెలిపారు. ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు స్వామీజీ సమాధానాలు ఇచ్చి, వారిలో ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు, వశిష్ఠ పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , సెక్రటరీ పడాల ప్రభాకర్, నిర్మల్ టౌన్ ప్రెసిడెంట్ అయ్యన్నగారి. శ్రీధర్, శ్యామ్ ప్రకాష్, స్టేట్ ఈసీ మెంబర్ షబ్బీర్, రాజు, మల్లేష్ , పాఠశాల ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగన్వాడీ బిల్డింగ్కు ముగ్గు పోసిన సర్పంచ్

**బానోత్ పున్నం చందర్**

**గూడూరు,జనవరి05(జనంసాక్షి) :** మర్రిమిట్ట గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా బాధ్యతని సర్పంచ్ బానోత్ పున్నం చందర్ అన్నారు. సోమవారం గూడూరు మండలంలోని మర్రిమిట్ట గ్రామ పంచాయతీకి ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మంజూరురైనా అంగన్వాడీ బిల్డింగ్ కు సర్పంచ్ పున్నం చందర్ మరియు అధికారులతో కలసి ముగ్గు పోసినారు.ఈసందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈ జిఎస్ ద్వారా మర్రిమిట్ట గ్రామ పంచాయతీకి అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు కావడం సంతోషకరమని,ఎంతో శ్రద్ద చూపి మంజూరు చేసిన అధికారులకు గ్రామ పంచాయతీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ చొరవతో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ



రాజ్ ఏఈ అఖిల్,వర్క్ఇన్స్పెక్టర్ దార రాజు,సిడిపిఓ నీలిమ,సూపర్వైజర్ కళావతి,సీనియర్ అసిస్టెంట్ జయ కృష్ణ,గ్రామ కార్యదర్శి గుగులోతు మధు,ఉప సర్పంచ్ రవి,వార్డ్ మెంబర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి సునీల్,గూడూరు మండల కాంగ్రెస్ మాజీ టౌన్ అధ్యక్షులు సయ్యద్ కరీంపాషా,ఎర్రయ్య,జగన్,రమేష్, హుస్సేన్,ముకేశ్,వెంకన్న, వెంకటేష్,బాలు,యాకయ్య గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి సహకరించండి

**జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అమ్జద్**



**బెల్లంపల్లి, జనవరి 5, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణాభివృద్ధికి సహకరించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను మంచిర్యాల జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అమ్జద్ కోరారు. సోమవారం ఆయన మంచి ర్యాల పట్టణంలో ఎంపీ వంశీకృష్ణను మర్యాద పూర్వకంగా కలిసి బెల్లంపల్లి పట్టణ సమస్యలను విన్నవించారు. వాటితో పాటు బెల్లంపల్లి పట్టణంలోని ఖబ్రస్థాన్ విస్తరణకు స్థలం ఇప్పించి నిధులు కేటాయించాలని కోరారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని పేద ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కేంద్ర నిధులతో రుణాలు ఇప్పించి ఆర్థికంగా వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మసీదుల్లో మౌళిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి ఎంపీ వంశీకృష్ణ సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వెండి బంగారం వర్తక సంఘం కార్యవర్గ ఎన్నిక



**నిర్మల్ బ్యూరో, జనవరి05,(జనంసాక్షి) :** నిర్మల్ పట్టణ వెండి బంగారం వర్తక సంఘం కార్యవర్గాన్ని సోమవారం స్థానిక సంఘ భవనంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పుదరి రాజేశ్వర్, అధ్యక్షులుగా కోటగిరి అశోక్,ప్రధాన కార్యదర్శిగా అ దుముల్ల నర్సయ్య, కోశాధికారిగా కుంటాల కిషన్, ఉపాధ్యక్షులుగా ముప్పిడి రవి,కోనేరు నరేష్,కొండాజీ శ్రావణ్,కందుల హరీష్, కార్యదర్శిలుగా వెగ్గలం ప్రవీణ్ కుమార్,గుండోజు గౌతమ్,గౌరవ సలహాదారు లుగా సంతోష్ తోపాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు శాలువా, పులమాలతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు కోటగిరి అశోక్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి పాటుపడుదామని,ప్రభుత్వ పరంగా సంక్షమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## పోతపల్లిలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ



**పెంచికల్ పేట్ జనవరి 5 (జనంసాక్షి) :** మండలంలోని పోతపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ దుర్గం పోషన్న ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు ఈ గ్రామసభలో గ్రామపంచాయతీలో పరిధిలో ఉపాధిహామీ పథకం,పంచాయతీరాజ్, ఐకేపీ, అంగన్వాడీ శాఖలలో జరుగుతున్న ప్రగతిని గ్రామసిబ్బంది సభలో చదివి వినిపించారు గ్రామంలో సమస్యలు, చేపట్టబోయే అభివృద్ధి పనులు ప్రదానంగా నర్సరీ, వెలుగు బిల్డింగ్, శానిటేషన్,మిషన్ భగీరథ,ఉపాధిహామీ పథకంలో పనిరోజుల పెంపు వంటి అంశాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాకేష్,ఉప సర్పంచ్ గిరుగుల చిన్నయ్య,వార్డ్ సభ్యులు బండి వెంకటాచలం, అల్లూరి లక్ష్మ, తోగామ సాయికుమార్, దెబ్బటి మహేష్,ఏఎన్ఎం చంద్రకళ,ఐకేపీ సీసీ లక్ష్మనారాయణ ఐకేపీ సీఏ అంగన్వాడీ సిబ్బంది,ఆశ కార్యకర్త,ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్తులు పాల్గొన్నారు